


## విద్యారంగ సమస్యలపై ఈ నెల 18 నుంచి పోరు యాత్ర

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి**

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు11 ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం గురువారం మెదక్ పట్టణంలో జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి హాజరైన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ మహిళలపై అత్యాచార ఘటనల జరుగుతున్నాయని, అలాగే బడుగు, బలహీన, మధ్య తరగతి ప్రజలు దాడులకు, అనచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటకీ పూర్తిస్థాయిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందలేదని అన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఈ నెల 18 నుంచి 21 వరకు అన్ని జిల్లాల్లో సైకిల్ యాత్ర ప్రారంభం అవుతుందని, విద్యా రంగ సమస్యలపై ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్, ఉపాధ్యాయులు జగన్,నాయకులు నవీన్, అజయ్, కార్తీక్, పోచయ్య, చరణ్ పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట అర్బన్, అగస్టు 11, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ మెరిట్ మీన్స్ 2022-23 స్కాలర్ షిప్‌ల కోసం మైనార్టీ(ముస్లిం, క్రిష్టయన్, సిక్కు, బౌద్ధ, జైన్,పార్శి) విద్యార్థులు వచ్చే నెల 30వ తేదీలోపు ప్రీ మెట్రిక్ స్కారల్ షీప్, అక్టోబర్ 31లోపు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి సి.హెచ్.గోపాల్‌రావు గురువారం తెలిపారు. ఒకటి నుంచి 10 తరగతి విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి, ఐటిఐ, ఐటిసి కోర్సులు చేస్తున్న వారు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల కోసం, డిగ్రీ, పీజీ, సాంకేతిక వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న వారు మెరిట్ కమ్ మీన్స్ ఆధారిత స్కాలర్ షిప్‌ల కోసం అర్హత కలిగిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ జాతీయ స్కాలర్ షిప్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. స్కాలర్ షిప్స్, జివోవి.ఐఎన్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఎంఐఎన్ఓ ఆర్ ఐటివైఎఫ్ఎఫ్ఎఐఅర్ఎస్.జివోవి.ఐఎన్ అనే వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ చూడాలన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పథకాల లబ్ధిదారులు

## మహిళా లబ్ధిదారులతో మంత్రి కెటిఆర్ వీడియో కాన్ఫరెన్స్

**మెదక్ అర్బన్, ఆగస్టు11 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, దళిత బంధు మహిళా లబ్ధిదారులతో కలిసి పురపాలక శాఖ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామరావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయా సంక్షేమ పథకాలు ఎలా అమలవుతున్నాయి, వాటి ప్రయోజనాలు ఎలా ఉన్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ కిట్టు అందుతుందా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూదమ్మ అనే మహిళల మాట్లాడుతూ గతంలో ఫించన్లు 200 రూపాయలు మాత్రమే ఇచ్చే వాళ్లు సార్.. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ 3016 రూపాయలు వికలాంగుల ఫించన్లు, 2016 రూపాయలు ఒంటరి మహిళ ఫించన్లు ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గర్భిణీ స్త్రీ లావణ్య మాట్లాడుతూ మొదటి డెలివరీ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేయించుకున్నాను.. కేసీఆర్ కిట్టు ఇచ్చారు.. చాలా సంతోషంగా ఉందని, అలాగే రెండో డెలివరీ కూడా గవర్నమెంట్ మాస్పిటల్‌లోనే చేయించుకుంటానని తెలిపారు. తనకు కేసీఆర్ కిట్టు అందించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి కేటీఆర్‌కు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు ఆరెళ్ల గాయత్రి, రాగి వనజల, బట్టి లలిత, దొంతి లక్ష్మ, యశోద, వేదవతి, కళ్యాణి, జయశ్రీ, మమత, రుక్మిణి, షేకమ్మ, మానస, శంసున్నీసా బేగం, రామాయంపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పుట్టి విజయలక్ష్మీ, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఈఈసెట్‌లో రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

**పెద్దశంకరంపేట, ఆగస్టు11 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా డీఈడీ కోర్సుల్లో అడ్మిషన్ల కొరకు ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఈఈసెట్‌లో పెద్దశంకరంపేట మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. జూలై 23వ తేదీన ఈ పరీక్ష నిర్వహించగా గురువారం అధికారులు ఫలితాలు విడుదల చేశారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రవీందర్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించగా, అదే గ్రామానికి చెందిన శేఖర్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించాడు. ఇద్దరు విద్యార్థులు కూడా పెద్దశంకరంపేటలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులను గ్రామస్థులు అభినందించారు.

## టెక్నాలజితో అభివృద్ధి సాధించుకుందాం

**-జిల్లా పోలీసు, న్యాయమూర్తులు**




సైబర్ అంబాసిడర్‌గా నందికి మొదటి బహుమతిని అందచేస్తున్న జిల్లా అధికారులు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకుని అభివృద్ధి సాధించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, అదే తీరుగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అంతే ఆజాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన సైబర్-3 సైబర్ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణ శివారులోని కింగ్స్ ఫంక్షన్ హాల్‌లో గ్రాండ్ ఫినాలే కార్యక్రమం నిర్వహించారు. అదనపు ఎస్పి(డిటిసి) మధుకర్‌స్వామి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆశాలత, అదనపు కలెక్టర్ రాజర్షిషాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పెరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మారాలని సూచించారు. పోలీసుల ప్రజా సేవలకే అంకితమై పనులు చేస్తున్నట్లు గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ అంబాసీడర్‌ను తయారు చేయడం సంతోషకరమన్నారు. సైబర్ సెన్స్, కామన్‌సెన్స్, సైబర్‌సెక్యూరిటీ కొద్దిగా కామన్ సెన్స్ ఉపయోగిస్తే సైబర్ నేరాలను అరికట్టడం పెద్ద సమస్య కాదన్నారు. సైబర్ అంబాసీడర్‌గా శివపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని నందినికి మొదటి, మోర్గి టిఎస్ఎంఎస్ పాఠశాల విద్యార్థి సి ప్రసాద్‌కు ద్వితీయ, మోర్గి టిఎస్ఎంఎస్ పాఠశాల విద్యార్థి భవానీలకు తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి, జహీరాబాద్ డిఎస్పిలు రవీందర్‌రెడ్డి, వి రఘు, బాలాజీ, పోలీసు అధికారులు రమేష్, రామ్‌రెడ్డి, శివలింగం, వినాయకరెడ్డి, హేమరాణి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

**జిల్లా కలెక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, ఆగష్టు 11, ప్రభాతవార్త:** సమాజంలో కులమతాలు, అసమనతలు తొలిగిపోవాలి మహనీయుల త్యాగల ఫలితం ఈనాటి భారతదేశ స్వాతంత్ర్యం వారి కలలను సహకారం చేసే బాధ్యత ప్రతిపౌరినిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లాలో స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా మోర్ మార్కట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉద్యోగులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు తదితర వర్గాల వారితో "ఫ్రీడం రన్" ను కలెక్టర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మోర్ మార్కెట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి పాల్గొన్నారు.

# ఫ్రీడమ్ రన్ అదుర్స్

## పండుగలా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు వేడుకలు

### పాల్గొన్న జిల్లాల కలెక్టర్లు, అధికారులు, యువకులు



ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు

**మెదక్ అర్బన్, ఆగస్టు11 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను అద్భుతమైన పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విజయవంతంగా ప్రతి రోజూ కార్యక్రమాలు జరుగుతున్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ నుంచి ప్రారంభమైన ర్యాలీని జిల్లా కలెక్టర్ హరీష్ జెండా ఊపి ప్రారంభించగా ర్యాలీ స్థానిక రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవాలైన వజ్రోత్సవాలను తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఎంతో అద్భుతంగా పండగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశంలో ఎంతో గర్వించదగిన పండుగ జరుపుకుంటున్నామని, ఈ వజ్రోత్సవాలను ఎందుకు జరుపుకుంటున్నామే విషయాలు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య భారత స్ఫూర్తిని వివరించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలైదని, స్వాతంత్ర్య కోసం ఎందో దేశ భక్తులు పోరాటం చేశారని, దీనిని ఎవరూ మరిచిపోరాదని కలెక్టర్ పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య కోసం పోరాడిన యోధుల గురించి ముఖ్యంగా విద్యార్థులు, యువకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం సూచించిన మేరకు ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పదిహేను రోజుల పాటు రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు పాఠశాల విద్యార్థులు థియేటర్లలో ప్రదర్శించబడుతున్న గాంధీ చిత్రాన్ని తప్పకుండా వీక్షించాలన్నారు. అలాగే శనివారం నిర్వహించనున్న ఫ్రీడమ్ ర్యాలీలో యువకులు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. దీంతో పాటు ఈ నెల 16న నిర్వహించే సామూహిక గీతాలాపనకు సంబంధించి పాఠశాలల్లో బడి మోగే సమయంలో మెదక్ పట్టణ వ్యాప్తంగా సైరన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవి మోగగానే ఉదయం 11.30 గంటలకు ప్రతి ఒక్కరూ ఎక్కడ ఉన్నా నిశ్శబ్ధం పాటిస్తూ జాతీయ గీతాలాపన చేయాలని, జాతీయ జెండాను గౌరవించేలా ఉండాలని కలెక్టర్ హరీష్ తెలిపారు. అలాగే 18వ తేదీ వరకు ఫ్రీడమ్ కప్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఫ్రీడమ్ రన్‌లో 75 మీటర్ల పొడవుతో ఉన్న జాతీయ పతాకాన్ని విద్యార్థులతో ప్రదర్శింపచేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, ప్రతిమ సింగ్, అదనపు ఎస్పీ బాలస్వామి, జెడ్పీ సీఈవో వెంకట శైలేష్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, డీపీవో తరుణ్ కుమార్, డీఈవో రమేష్ కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు, డీఏవో పరశురాంనాయక్, డీఎస్పీ సైదులు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పట్టణంలోని యవకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### భావి భారత పౌరులకు తెలియ జేసేందుకే స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రెండు శతాబ్దాల సుదీర్ఘ భారత స్వాతంత్ర్య చరిత్రను భావి భారత పౌరులకు తెలియజేసేందుకే స్వాతంత్ర్య వజ్రోత్సవాలు సర్కారు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా అధికార యంత్రాంగం ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ జెండాను ఊపి ప్రారంభించారు. పాత బస్టాండు నుంచి ప్రారంభమైన ఫ్రీడమ్ రన్ డిగ్రీ కళాశాల మైదానం నుంచి కోమటిచెరువు ఓపెన్ అడిటోరియం వరకు సాగింది. ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న యువకులు, పోలీసు సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు జాతీయ జెండాలను చేతబూని వందేమాతం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. జాతీయ జెండాలోని మూడు రంగులతో కూడిన యూనిఫామ్ దరించి ఫ్రీడం రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రజల్లో నెలకోల్పేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మంత్రి తన్నీరు హరీష్ రావు మార్గదర్శకత్వంలో ప్రభావవంతంగా స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వంద సంవత్సరాల క్రితం స్వాతంత్ర రాకముందు ఉన్న పరిస్థితులు నేటీ పరిస్థితులు పిల్లలకు తెలియజేయాలన్నారు. ఈనెల 12న రాఖీ పౌర్ణమి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అనాధ శరణాలయాలకు వెళ్లి అనాధ పిల్లలకు దుస్తులు అందించి వారితో ఒక పూట గడిపి భోజనం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు స్వాతంత్ర సమర యోధులకు నిజమైన నివాళులన్నారు. కులం, మతం, జాతీ భేదం లేకుండా అందరూ సంతోషంగా పాల్గొంటున్నారని తెలిపారు. సీపీ శ్వేత మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో దేశ ప్రజలకు సేవ చేసేందుకు మనమందరం పునరంకితం అవుదామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, తహశీల్దార్ విజయ్‌సాగర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.



ఫ్రీడమ్ రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**ములుగు, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. గురువారం ములుగు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లావణ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ముఖ్యంగా విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాలు, రోడ్ల సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజాప్రతినిధులు చెప్పిన సమస్యలను అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారని, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులకు ఎలాంటి అవసరాలు ఉన్నా నేను గజ్వేల్‌లోనే 24 గంటలు అందుబాటులో ఉంటాను కాబట్టి మీకు ఉన్న సమస్యలు తెలియజేసినట్లయితే స్థానిక మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించేందుకు నావంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత ఈ వేడుకలను పండుగలా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అందరికీ తెలిసేవిధంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డితో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## జిల్లా ప్రజలకు మంత్రి హరీష్‌రావు రక్షా బంధన్ శుభాకాంక్షలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ప్రజలకు రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అన్నారు. ఈ మంచి అను బంధాన్ని అప్యాయతను పర్వదినాన్ని అనందంగా జరుపుకోవాలన్నారు. ఈ పండు గను అన్నా చెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా పండుగను జరుపుకుంటారని తెలిపారు. సోదరుడు, సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## రాఖీ పౌర్ణమి రోజు సెలవు ప్రకటించకపోవడం సిగ్గుచేటు

### బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి

**హుస్నాబాద్, ఆగస్టు11, ప్రభాతవార్త :**

నేడు అనగా శుక్రవారం రోజున రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం రోజున ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాఖీ పండగ రోజు సెలవు ప్రకటించకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వ్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అన్నా చెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సెలవు దినంగా ప్రకటించకుండా ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బ తీసేవిదంగా ప్రవర్తిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాఖీ పండగ రోజున సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, ఒబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### తీజ్ పండగకు హాజరైన జిల్లా అధ్యక్షుడు

హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం పంతుల్‌తండాలో గురువారం రోజున బిజెపి నాయకులు లావుడ్య వీరానాయక్, రైనానాయక్‌ల ఆధ్వర్యంలో గిరిజన పండగ అయిన తీజ్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్య క్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామ గిరిజనులకు ఆయన తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తీజ్ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డికి గిరిజనులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం గిరిజ న ఆరాధ్య దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజిపి జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఎస్టి మోర్చ ప్రధాన కార్యదర్శి రైనానాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న శ్రీకాంత్‌రెడ్డి

## నాణేలతో రాఖీ చిత్రం ఆవిష్కరణ



నాణేలతో రాఖీ చిత్రాన్ని చిత్రించిన రామరాజు

**గజ్వేల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని 15వేల పైచిలుకు అన్ని రకాల నాణేలతో 10 అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని మూడు రోజులు కష్టపడి చిత్రించి గురువారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్తసమాజ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి, రక్షా బంధన్‌గా పిలువబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ అని, రాఖీ అనగా రక్షణ బంధం అని, ఇది అన్నా చెల్లెల్లు, అక్క తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ అన్నారు. చెల్లె తన అన్న మహోన్నత శిఖరా లకు ఎదగాలని కోరుకుంటూ అన్న య్యకు కట్టేదే ఈ రాఖీ అన్నారు. మానవ సంబంధాలకు, అనుబం ధాలకు ప్రతీకగా పిలిచే పండుగ రాఖీ పండుగ ఒక్కటే అన్నారు.

## నేటి నుంచి కాంగ్రెస్ ఆజాదికా పాదయాత్ర

**జహీరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఆజాదికా అమృత్ మహోత్సవాలను పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తారీఖు నుంచి 14వ తేదీ వరకు ఆజాదికా గౌరవ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఎఐసిసి ఆదేశాల మేరకు టిపిసిసి సూచనలతో మాజీ మంత్రి గీతారెడ్డి పిలుపు మేరకు 75 కిలో మీటర్ల మేర పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ నెల 12న పట్టణంలోని ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి జహీరాబాద్ పట్టణం నుంచి పాదయాత్రను ప్రారంభించి ఝరాసంగం మీదుగా న్యాల్‌కల్ మండలం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 13వ తేదీన మండల కేంద్రమైన న్యాల్‌కల్ నుంచి గంగ్వార్ చౌరస్తా గుండా జహీరాబాద్ ఆర్టీఓ చెక్‌పోస్టు వరకు పాద యాత్ర ఉంటుందన్నారు. 14వ తేదీన కోహీర్ చౌరస్తా నుంచి జహీరాబాద్ మీదుగా మొగుడంపల్లి వరకు 75 కిలో మీటర్ల మేర 75 జాతీయ జండాలను చేబూని పాదయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు.



జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## పాపన్నపేటలో విద్యార్థుల ర్యాలీ

**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాపన్నపేటలోని శ్రీవిద్యా పాఠశాల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జండాలను చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ రవీందర్‌గుప్తా మాట్లాడుతూ వజ్రోత్సవాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ర్యాలీ కొంతవరకు దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలి : ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపిపి జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జమ్లా నాయక్, ఎంపీడీవో రియాజుద్దీన్, మెదక్ జిల్లా పీఆర్టీయూ గౌరవ అధ్యక్షులు రామచంద్రచారి, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు విజయ్ కుమార్, నందయ్యగారి శ్రీనివాస్, మారుతి, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు



ఆటపోటీలను ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్

**కౌడిపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** వజ్రోత్సవ ద్విహాస్తాహాల్ భాగంగా గురువారం రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్మశేకులు, పంచాయతీ సెక్రెటరీ సలీం, పిఈటి కృష్ణగౌడ్, ఉపాధ్యాయుడు మార్కండేయ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ ప్లాంట్ ప్రారంభం



రుద్రారంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ మాధవి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఉచిత నీటి శుద్ధి ప్లాంటును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు మాధవి తెలిపారు. గురువారం రుద్రారంలో గ్రామంలో ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ వారి సౌజన్యంతో నిర్మించిన ఉచిత నీటి శుద్ధి ప్లాంట్‌ను తహసీల్దార్ రాజేశ్వర్ రావు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, సర్పంచి మంచాల లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామానికి నిటి శుద్ది ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని పరిశ్రమ యజమాన్యాన్ని ఏర్పాటు చేయాలని కోరగా, స్పందించిన యజమాన్యం నీటి శద్ది ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని సర్పంచి లక్ష్మణ్ తెలిపారు. దాతల సహయంతో 450 రేషన్ కార్డు లబ్దిదారులకు ఒక్కో వాటర్ క్యాన్‌ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివకుమార్, ఉప సర్పంచ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనురాధ,ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ యజమాన్యం, గ్రామస్తులు పాల్గోన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



చిన్నశంకరంపేటలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ, ఫీల్డ్ అసిస్టెంట్లు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తిసుకోవడం అభినందనీయం అని జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవి అన్నారు. గురువారం చిన్నిశంకరంపేటలో కేసీఆర్ చిత్రపటానికి ఫీల్డ్ అసిస్టెంట్లు క్షీరాభీషేకం చేశారు. పాల్గొన్న జడ్పీటీసీ మాధవి మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తిసుకుంటున్నట్లు ప్రకటించిన మంత్రి ఎర్ర బెల్లి దయాకర్‌రావుకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గోన్నారు.

## ఆటల పోటీలు ప్రారంభం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవాలలో బాగంగా పట్టణంలోని జడ్పీ ఉనత్న పాఠశాలలో ఆటల పోటీలను మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్ ప్రారంభించారు. వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ఈ అజాదీక అమృత్ మహోత్సవాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అలాగే టీ మాందాపూర్‌లో ముగ్గుల పోటీలు, కబడ్డీ ఆటలని సర్పంచి బిక్షపతి గౌడ్ ప్రారంభించారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న విజయశేఖర్



పాపన్నపేటలో ఫ్రీడమ్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం



అల్లాదుర్గంలో ఫ్రీడం రన్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కౌడిపల్లిలో ఫ్రీడ ం రన్ నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నశంకరంపేటలో ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం



టేక్మాల్‌లో ఫ్రీడం రన్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



వెల్దుర్తిలో ఫ్రీడమ్‌రన్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు, యువత

# మెదక్ జిల్లాలో ఫ్రీడం రన్ విజయవంతం

**పాపన్నపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని పాపన్నపేటలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని నేతాజీ చౌరస్తా నుంచి వ్యవసాయ మార్కెట్ వరకు విద్యార్థులు, యువకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జండాలను పట్టుకుని 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ లక్ష్మికాంతరెడ్డి, తహసీల్దార్ హర్దీప్‌సింగ్, ఎఎస్ఐ గాలయ్య, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**టేక్మాల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** వజ్రోత్సవాల్లో త్రివర్ణ పతాక కీర్తిని నలుదిక్కుల చాటాలని అల్లాదుర్గం సిఐ జార్జ్ అన్నారు. గురువారం అల్లాదుర్గంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని స్థానిక బస్టాండ్ నుండి చౌరస్తా వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటీసీ ఫోరం అధ్యక్షుడు దశరథ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అంజీ యాదవ్ ఎంపిడిఓ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ధనుంజయ్‌గౌడ్, ఎయస్ దేవిదాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాములు, అయా శాఖ అధికారులు, నాయకులు, ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

**కౌడిపల్లిలో...**

**కౌడిపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

వజ్రోత్సవాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గురువారం స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో యువతకు వన్‌కే ఫ్రీడమ్‌రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌడిపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి ధర్మాసాగర్ గేటు వరకు విద్యార్థులు, యువత ఉద్యోగస్తులు పోలీసులు చేపట్టిన ఫ్రీడమ్ వన్‌లో పాల్గొన్నారు. ఎంపిపి రాజు నాయక్, ఎంపీడీవో భారతి, తహసీల్దార్ తులసి రాములు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్, ఎస్పై శివప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా చిన్నశంకరంపేట ఎస్ఐ సుభాష్‌గౌడ్ ఆధ్వర్యంలో 1కే ఫ్రీడం రన్ ఉత్సాహంగా నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి విజయశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎస్ఐ సుభాష్ గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకులు, విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ శ్రీసోమేశ్వర తోరణం వరకు ఫ్రీడం రన్ చేశారు. అలాగే శాలీపేట, మదూర్, మాందాపూర్ తండా, భాగీర్తి పల్లి గ్రామాల్లో ఫ్రీడం రన్ చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి రాజిరెడ్డి, ఉప సర్పంచి జీవన్, ఈవో ప్రదీప్, నాయకులు కొడూరి రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో 2కె ఫ్రీడం రన్ గురువారం ఘనంగా నిర్వహించారు. తివర్ణ పతాకాలను చేతపట్టుకొని అన్ని శాఖ అధికారులు నాయకులు, పెద్దఎత్తున్న టేక్మాల్ చౌరస్తా నుంచి వీధులగుండా భారత్‌మాతకి జై నినాదంతో ర్యాలీ నిర్వహించారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** వజ్రోత్సవాలలో భాగంగా గురువారం వెల్దుర్తిలోని కుడి చెరువు కట్ట నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగ స్వాములు కావాలని ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీ టీసీ రమేష్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొని ఫ్రీడమ్ రన్‌ను విజయవంతం చేశారు. కార్యక్రమంలో డీఎస్‌వో శ్రీనివాస్, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీవో జగదీశ్వరచారి, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, మండల విద్యాధికారి యాదగిరి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, పంచాయతీ ఈవో బలరాంరెడ్డి, ఏపీవో రాజు, సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



భారతదేశ చిత్రం ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో గురువారం భారత స్వాతంత్ర 75వ వజ్రోత్సవ వేడుకలను విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులను భారతదేశ చిత్రపటం ఆకారంలో ఏర్పాటుచేసి అందరిని ఆకర్షించేలా కార్యక్రమాన్ని చేపట్టారు. తదనంతరం స్థానిక ఎస్ఐ కృష్ణమూర్తికి విద్యార్థులు రాఖీ కట్టి ముందస్తు రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్జకుంట రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఉపాధ్యాయులు రేణుక, రమణ, మౌనిక, బాలమణి, రాణి, వీన, మంజుల, వనజ, పుష్ప, సుజాత, రాజు, నందిని, ఈశ్వరమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న జెఎస్ఆర్

**హుస్నాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం మైసమ్మవాగుతండా గ్రామంలో గురువారం రోజున గిరిజనులు నిర్వహించిన తీజ్ ఉత్సవాల కార్యక్రమానికి వృక్షప్రసాదదాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,ఏఐఎఫ్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై గిరిజనుల ఆరాధ్య దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు భాస్కర్‌నాయక్,ఎస్పి నాయక్ రాజునాయక్,రాజు,రాజిరెడ్డి,ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఆరోగ్య శిబిరం నిర్వహణ

**వెల్దుర్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రైతుల వద్ద ఉన్న గొర్రెలు, మేకలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణ గురించి గురువారం వెల్దుర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని శేరిలా గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 315 గొర్రెలు, మేకలకు వెంటర్నరీ సిబ్బంది చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. వర్షాకాలంలో గొర్రెలు, మేకల యజమానులు వాధ్యుల నివారణకు వెటర్నరీ సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది ఫజల్, ఖాజా, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**వర్గల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీవర్గల్ విద్యా సరస్వతీ శనైశ్చరాలయంలో నెలకొల్పిన శ్రీదేవి భూదేవి సహిత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి శ్రావణ నక్షత్రం సందర్బంగా గురువారం లక్ష తులసి దళాలతో అర్చన, విశేష అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు ఆలయ చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతి నేతృత్వంలో నిర్వహించారు. యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతి మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తిశ్రద్ధలతో భగవంతున్ని స్మరిస్తే ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటారన్నారు. దైవ చింతన మానవాళికి అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మృఖండ మహర్షి జయంతి

-పట్టణంలో పల్లకి సేవ ఊరేగింపు

**జహీరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన రాఖీ పౌర్ణమి, మృఖండ మహర్షి జయంతి, జంధ్యాల పండగలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పద్మశాలి సంఘం జహీరాబాద్ అధ్యక్షులు గడ్డం జనార్దన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమృత్ మహోత్సవంలో భాగంగా మువ్వన్నెల జండాలను చేబూని దేశభక్తిని చాటుతూ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామన్నారు. పద్మశాలి కుల బాంధవులతో పాటు పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఉత్సవాల్లో పాల్గొని జయంతి ఉత్సవాలు విజయవంతంగా ముగిసేలా సహకరించాలని వినతి చేశారు. కార్యక్రమ ఊరేగింపు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై కుమార్ హోటల్, చౌరస్తా, హనుమాన్ మందిర్, నాగులకట్ట మీదుగా గడి మహేలాలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు వెళ్లి తిరుగు ప్రయాణం నాగుల కట్ట మీదుగా శ్రీమార్కండేయ మందిరంవరకు చేరుకుంటుందన్నారు. ఉదయం 10 గంటలకు ఆజాదిక అమృత్ మహోతవంలో భాగంగా మార్కెడేశ్వర మందిరంలో పద్మశాలి పతాక ఆవిష్కరణ, స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని భారత మాత దాస్య శృంఖలాలు తెంచడానికి ప్రాణాలు అర్పించిన అమరవీరులైన భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజులాంటి వారితో పాటు స్వాతంత్ర్య సమరంలో అసువులు బానిన సమస్త స్వాతంత్ర్య సమరయోధులందరికి ఘన నివాళులర్పించడం జరుగుతుందని గడ్డం జనార్ధన్ పేర్కొన్నారు.

## పేదల వివాహాలకు సహాయం అందిస్తా : సర్పంచ్

**కొండపాక, ఆగస్టు 11, ప్రభాతవార్త :** పేదలను అదుకోవడంలోనే నిజమైన తృప్తి లభిస్తుందని సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌గౌడ్ అన్నారు. గురువారం దుద్దెడ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మి కూతురి వివాహనికి పుస్తె మెట్టెలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి కూతురు త ండ్రి గత 12 యేండ్ల క్రితమే గుండెపోటుతో మరణించగా తల్లి కూలీ పనులు చేస్తు తన పిల్లలను పోషించిందన్నారు. ఈ క్రమంలో లక్ష్మి కూతురు వివాహనికి ఇబ్బంది పడుతుండడంతో విషయాన్ని తెలుసుకొని పుస్తె మెట్టెలు అందించడం జరిగిందన్నారు. పేదలను అదుకోవడానికి సహృదయులు ముందుకు రావాలని ఆయన కోరారు. నిరుపేదల వివాహనికి పుస్తె మెట్టెలు అందించడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మిదె శివకుమార్, గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్, ఎరమైన కనకయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 21న ప్రత్యేక జడ్పీ సర్వసభ్య సమావేశం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** 75వ సా ్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం సందర్భంగా ఈనెల 21న ఉదయం 10.30కి జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.రమేష్ గురువారం తెలిపారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవాలపై సమీక్షా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి సకాలంలో హాజరు కావాలన్నారు.

## ఓటర్ ఐడిని ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి

**కొమురవెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భారత చీఫ్ ఎలక్షన్ కమిషన్ అదేశాల మేరకు ఓటర్ ఐడిని అధార్‌తో అనుసంధానం చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లో ప్లే స్టోర్ అప్‌లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను ఇన్స్టాల్ చేసుకుని ప్ర క్రియను పూర్తి చేసుకోవాలన్నారు. లేదా మండల పరిధిలోని అయా గ్రామాలలోని బిఎల్‌ఓల వద్ద ఫారం 6(బి) నమూనా నింపి ఓటర్ ఐడి కార్డు, అధార్ కార్డు జిరాక్స్ పత్రలన జతపరిచి బిఎల్‌ఓలకు ఇవ్వలన్నారు.

## మజీద్‌పల్లిలో జెండా పండుగ



మజీద్‌పల్లిలో స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**వర్గల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జాతీయ జెండాలతో ఫ్రీడం రన్ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గ్రామాల్లోని ప్రతి ఇంటికి జాతీయ జెండాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ గౌరవాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని తెలిపారు. జాతీయ జెండా భారతదేశ గౌరవాన్ని కాపాడాల్సిందిగా భావితరాలకు అందజేయాల్సి న బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు లతశివరాములుగౌడ్, గొల్ల లక్ష్మిసత్యం, సంగీతవేణుగోపాల్‌రావు, గుర్రాల కర్ణాకర్, చౌదరిపల్లి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గుప్త, ఎంపిటిసి మేదిని సజనితబిక్షపతిరెడ్డి, ఎంపిటిసిలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి టిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే

**గుమ్మడిదల, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కొత్తపల్లి గ్రామంలోని సూరారం మల్లేష్ టీఆర్ఎస్ కార్యకర్తలకు గుండెపోటు రావడంతో మెరుగైన వైద్యం చేయించడానికి కుటుంబసభ్యులు ఎంపీటీసీ, సర్పంచ్‌ని ఆర్థికసాయం కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ఎంపిటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటీసీ చిన్నపాపని కుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ తెలియజేశారు. ఇట్టి విషయం తెలియగానే ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గుండెపోటు ఆపరేషన్ ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయల ఆర్థిక సాయం ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి ద్వారా బాధిత కుటుంబానికి అందివ్వడం జరిగిందని తెలిపారు. అలాగే మాజీ ఎంపిటీసీ సత్తయ్య కుటుంబ సభ్యులు మల్లేష్ కు నల్లవల్లి ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మల్లేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సద్ది విజయభాస్కర్‌రెడ్డి, టీఆర్ఎస్ కొత్తపల్లి మల్లేష్ గౌడ్, నల్లవల్లి సత్యనారాయణ, కుమ్మరి కృష్ణ కుటుంబ సభ్యులు, సత్తి సత్తయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో నలుగురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పెద్దశంకరంపేట పట్టణానికి చెందిన బి.లాలయ్యకు రూ.15 వేలు, కటికె ముత్రాంకు రూ.15 వేలు, మల్గొండ శేఖర్‌కు రూ.32 వేలు, కె. నర్సింలుకు రూ.14 వేలు చొప్పున మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయ రామరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మరళీ పంతులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దామోదర్, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, నాయకులు ఆర్ఎన్. సంతోష్, మల్లేశం, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

-ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనర్సమ్మ

**కొల్చారం, ఆగస్టు 11 ప్రభాతవార్త:** విద్యార్థులకు బాల్యం నుంచే బంగారు బాటలు వేయాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సంబరాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనర్సమ్మ అన్నారు. గురువారం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారి విద్యార్థులకు మహనీయుల చరిత్రను వినిపించారు. అలాగే దేశ భక్తి, స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని కథలు, పాటలు చెప్పి, చిన్నారులను స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో ముస్తాబు చేశారు. ఈ సందర్బంగా లక్ష్మీనర్సమ్మ మాట్లాడుతూ చిన్నారులకు బాల్యం నుంచే స్వాతంత్ర్య సమర యోధుల గురించి చెప్పి వాళ్ల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినవారం అవుతామని అన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం : అనంతుల ప్రశాంత్

**కొండపాక, ఆగస్టు 11, ప్రభాతవార్త**

సీఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ అన్నారు. గురువారం కొండపాకలో అదే గ్రామానికి చెందిన మరమైన లక్ష్మికి రూ॥ 16 వేల సీఎంఆంఎఫ్ చెక్కును అందించారు. ఆదే విధంగా సిర్సనగండ్ల గ్రామానికి చెందిన ఎర్రోళ్ళ కిషన్‌కు రూ॥ 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఖరీదైన వైద్యన్ని కార్పోరేట్ అసుపత్రుల్లో చెయించుకొని అప్పుల ఊబిలో కూరుకుపోకుండా సీఎంఆర్ఎఫ్ అదుకుంటుందన్నారు. సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నడని కోనియాడారు.

## కాంగ్రెస్ పార్టీ నేత నర్సారెడ్డి మృతి

**కొల్చారం, ఆగస్టు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప సర్పంచి, విద్యా కమిటీ చైర్మన్‌తో పాటు ఆధ్యాత్మిక భావాలుగల వ్యక్తి, తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు గంగసాని నర్సారెడ్డి ఇక మనకు లేరు.. అన్న వార్తను స్థానికులు జీర్ణించుకోలేకపోయారు. కొల్చారం గ్రామం శోకసంద్రం అయింది. గురువారం ఉదయం అనారోగ్యంతో చికిత్స పొందుతూ స్వగృహంలో శుక్రవారం నర్సారెడ్డి(75) మృతి చెందారు. నర్సారెడ్డి మరణవార్త తెలియగానే కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ నేతలు పెద్దఎత్తున తరలివచ్చి ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించారు. గ్రామ శివారులోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. నర్సారెడ్డికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు నర్సారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



నర్సారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌నేతలు



సమావేశంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు

రుద్రారం, మోతే గ్రామాలను

## మిరుదొడ్డి మండలం నుంచి విడదీయొద్దు

### మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

**మిరుదొడ్డి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రస్తుతం మిరుదొడ్డి మండలంలో ఉన్న రుద్రారం, మోతే గ్రామాలను నూతనంగా ఏర్పడే అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో కలపొద్దని గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిపి గజ్జల సాయిలు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల బాలరాజ్, మిరుదొడ్డి, లక్ష్మీనగర్ సర్పంచ్‌లు రంగనమైన రాములు, పిట్ల సత్యనారాయణ, మిరుదొడ్డి, అందె, ధర్మారం ఎంపిటిసిలు సుతారి నరసింహులు, లలిత చెప్యాల శ్రీనివాస్, కో-అప్షన్‌సభ్యులు హైమద్ ప్లకార్డులు చేపట్టి నిరసన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తొగుట మండలం ఏర్పాటుతో ఇప్పటికే మిరుదొడ్డి అన్ని రంగాలలో వెనుకబడిందని కొత్తగా ఏర్పడే అక్బర్‌పేట-భూంపల్లి మండలంతో మిరుదొడ్డి మండలంలో ఉన్న అనేక పెద్ద రెవెన్యూ గ్రామాలు అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో విలీనం కానున్నాయని తెలిపారు. భౌగోళికంగా చిన్నగా ఉన్న మిరుదొడ్డి మండలాన్ని దెబ్బతీయొద్దన్నారు. రుద్రారం, మోతే గ్రామాలను మిరుదొడ్డి మండలంలోని ఉంచాలన్నారు.

### మిరుదొడ్డి మండలానికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

**మిరుదొడ్డి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రజల అభీష్టం మేరకు మోతే, రుద్రారం గ్రామాలను మిరుదొడ్డి మండలంలోనే కొనసాగించాలని, అలాగే పోలీసుస్టేషన్ పరిధిలోని తొగుట మండలంలోని వరదరాజుపల్లి, గుడికందుల, గోవర్ధనగిరి గ్రామాలను మిరుదొడ్డి మండలంలో కలపాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బాయ్‌కట్ చేశారు. అనంతరం మండల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మిరుదొడ్డి తహాశీల్దార్ కార్యాలయంలో మెమోరండం ఇచారు. మిరుదొడ్డి మండలానికి ఏ మాత్రం అన్యాయం చేసిన మండల పరిరక్షణ కమిటీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.

### ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



సిద్దిపేటలోని శ్రీవాణి టెక్నో స్కూల్‌లో రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** అన్నా చెల్లెళ్ల అనురాగానికి అద్దం పట్టే రక్షాబంధన్ వేడుకలను జిల్లా కేంద్రంలోని శ్రీ వాణి టెక్నో స్కూల్ భారత్‌నగర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు సహచర విద్యార్థులకు రాఖీకట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యం, ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గౌడ సేన జిల్లా అధ్యక్షుడిగా రంగు అశోక్



నియామకం పత్రాన్ని అందుకుంటున్న అశోక్

**నంగునూర్, అగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన రంగు అశోక్‌గౌడ్ గురువారం గౌడ సేన జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మోర్ల ఏడుకొండలుగౌడ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న సర్దార్ పాపన్న జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రను విజయవంతం చేయాలన్నారు. తనపై నమ్మకం ఉంచి గౌడ సేన జిల్లా అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు అప్పగించిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రంగు మహేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, తాడూరి సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సిఎం దత్తత గ్రామంలో వజ్రోత్సవాలు



చెరువు కట్టపై పూల మొక్కలతో 75 అంకెను ఏర్పాటుచేసిన దృశ్యం

**మర్కుక్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు జాతీయ జెండాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు కట్టపై 75వ అంకెను మొక్కలతో ఏర్పాటుచేయడంతో ఆకట్టుకునే విధంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యబిక్షపతి, ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ మాట్లాడుతూ 75వ స్వాతంత్ర వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**అటవీ శాఖ ఆధ్వర్యంలో...**

**మర్కుక్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):** స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని కర్కపట్ల అటవీ ప్రాంతంలో సర్పంచ్ నర్సింహులు ఆధ్వర్యంలో ఎఫ్ఆర్ఓ కర్ణాకర్, ఎస్ఓ ఎండి.షెకావత్, ఎఫ్‌బీఓ జ్యోతి, ఎండి.కలీమొద్దీన్ అటవీ ప్రాంతంలోని పలు ప్రదేశాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులకు క్రీడాసామాగ్రి పంపిణీ

**కోహెడ, అగస్టు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శనిగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జడ్పీటిసి శ్యామల మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో రూ.15 వేల విలువ చేసే క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంత లభిస్తుందన్నారు. విద్యార్థులు చిన్న తనం నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కర్ర శ్రీహరి, సర్పంచ్ కర్ర జయశ్రీ రవీందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన జడ్పీటిసికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



కొమురవెల్లిలో ఫ్రీడం రన్ ప్రారంభిస్తున్న దృశ్యం



రంగనాయక సాగర్ కట్టపై ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం



బెజ్జంకిలో ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం



మర్కుక్‌లో ఫ్రీడం 2కె రన్ నిర్వహిస్తున్న దృశ్యం



గజ్వేల్‌లో ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం



జగదేవ్‌పూర్‌లో ఫ్రీడం పరుగును ప్రారంభిస్తున్న ఎంపిపి బాలేషంగౌడ్

# జిల్లాలో విజయవంతంగా ఫ్రీడం రన్

**చిన్నకోడూరు/బెజ్జంకి/నంగునూర్/మిరుదొడ్డి/కొమురవెల్లి, అగస్టు 11, ప్రభాతవార్త:**

అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు గురువారం ఫ్రీడం రన్ నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపిపి గజ్జల సాయిలు, సర్పంచ్ రంగనమైన రాములు, ఎంపిటిసి సుతారి నరసింహులు, ఎంపిడిఓ రాజిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తోట అంజిరెడ్డి, నమిలి భాస్కరాచారి, సూకూరి లింగంతోపాటు ఎస్సీ గురుకుల పాఠశాలల విద్యార్థులు, పోలీసు సిబ్బంది ప్రధాన వీధులగుండా త్రివర్ణ పతకాల చేపట్టి ఫ్రీడం రన్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జోగారి బాలనరసయ్య, పన్యాల వెంకటరెడ్డి, ఎనగంటి కిష్టయ్య ఆధ్వర్యంలో ఫ్రీడం రన్ నిర్వహించారు.

**చిన్నకోడూరులో...**

వ జ్రోత్సవ ఉత్సవాల్లో భాగంగా గురువారం చంద్లాపూర్ రంగనాయక సాగర్ కట్టపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి ప్రారం భించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, రూరల్ సీఐ జానకీ రామ్‌రెడ్డి, ఎస్ఐ శివానందం, సురగోని రవిగౌడ్, మోసర్ల జయవర్ధన్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, ములకల కనకరాజు, బొడిగె సదానందంగౌడ్, బిక్షపతి, శ్రీనివాస్‌రావు, మహిపాల్, నవీన్, బాబు, కిసర పాపయ్య, ఉమేష్‌చంద్ర, గంగ పర్శరాములు, నెమలి సుభాష్, మోసర్ల మదుసూదన్‌రెడ్డి, మేడికాయల వెంకటేశం అంజనేయులు, గుజ్జ రాజు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

వజ్రోత్సవాల సందర్భంగా రాజగోపాల్‌పేట పోలీసుల ఆధ్వర్యంలో నంగునూర్‌లో ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌వద్ద తహసీల్దార్ భార్గవ్, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ వేణు గోపాల్ ప్రారంభించారు. రన్ జగ్జీవన్‌రామ్ సర్కిల్ మీదుగా తహసీల్దార్ ఆఫీస్ చౌరస్తా నుంచి సిద్దన్న పేట స్టేజివరకు సాగింది. పోలీసు సిబ్బంది జాతీయ త్రివర్ణ జెండా కలర్‌ఉన్న టీషర్టులు ధరించి ఫ్రీడమ్ రన్నింగ్‌లో ప్రత్యేక అకర్షణగా నిలిచారు. జాతీయ జెండాను చేతిలో పట్టుకుని భారత్ మాతాకి జై, జై హింద్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమేష్‌గౌడ్, చౌడుచర్ల జైపాల్‌రెడ్డి, సిరికొండ మణి, ఎంపిటిసి బెదరు తిరుపతి పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

వజ్రోత్సవాల్లో భాగంగా కొమురవెల్లిలో ఫ్రీడం రన్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నిశాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, పిల్లలు ఉత్సహంగా పాల్గొన్నారు. కార్య క్రమంలో జడ్పీటిసి సిద్దప్ప, ఎంపిడిఓ అనురాధ, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చంద్రమోహన్, ఎంపిఓ మంజుల, సర్పంచ్ స్వామి, తలారి కిషన్, బిక్షపతి, రఘువీరారెడ్డి, కిష్టయ్య, నరసింహులు, మహేష్, కనకమల్లేశం, కనకచారి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

వజ్రోత్సవాల్లో భాగంగా పోలీస్, ప్రజాపరిషత్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన 2కె రన్ విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, సర్పంచ్ ధ్యావనపల్లి మంజుల, ఎంపిటిసి గుబెరి శారదలు హాజరై జెండా ఊపి 2 కే రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, ఎస్ఐ అవుల తిరుపతి, దమ్మని రాము, విజయ ప్రకాష్, కచ్చు రాజయ్య, పాకాల మహిపాల్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, మోహన్, దీటి రాజు, యువ జన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

వజ్రోత్సవాల్లో భాగంగా మర్కుక్‌లో సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ఆధ్వర్యంలో ఫ్రీడం 2కె రన్ గురువారం ఉదయం నిర్వహించారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడా పోటీలను ఎంపి డిఓ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా 2కె రన్‌లో తహసీల్దార్ అహ్మద్‌ఖాన్, కార్యాలయ సిబ్బంది, ఎంపిడిఓ ప్రవీణ్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, గ్రామస్తులు జాతీయ జెండా లతో పాల్గొన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మెరుగు శ్రీనివాస్, కార్యదర్శి శాంతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో...**

**గజ్వేల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

మువ్వన్నెల జెండా రాష్ట్రం నిండా అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వజ్రోత్సవాలలో భాగంగా గజ్వేల్‌లోని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం నుండి ఇందిరాపార్కు చౌరస్తావరకు ఫ్రీడం రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం కోసం ఉద్యమించిన గాంధీజీ కలలుగన్న అహింస మార్గంలో యువత నడవాలన్నారు. ప్రజలందరికీ ముందస్తుగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గడా అధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ ఎసిపి రమేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**

**జగదేవ్‌పూర్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, ఎంపిపి బాలేషంగౌడ్‌ల ఆధ్వర్యంలో ఫ్రీడం పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలనుండి యువత, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధులను స్మరిస్తూ 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ దాచారం కనకయ్య, గ్రామ తెరాస అధ్యక్షుడు బుద్ద నాగరాజు, ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బింగి మల్లేశం, నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు మచ్చ గణేష్, పోలీస్ సిబ్బంది భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

## మోడల్ స్కూల్ తీరు మార్చండి సారూ...!

### -కలెక్టర్‌కు విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**హుస్నాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్ తీరును మార్చలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమాయ కార్యదర్శి గడిపె సుజిత్‌కుమార్ గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుజిత్ మాట్లాడుతూ పట్టణంలోని మోడల్ స్కూల్‌లోగల హాస్టల్ పక్కనే వర్షాలకు నీరు నిలిచి చెరువు కుంటను తలపిస్తుందని, ఈ సందర్భంగా నిలిచిన నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు తయారై హాస్టల్లో ఉన్నా విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని కావున వెంటనే హాస్టల్ పక్కన నిలిసిన నీటిని తొలగించి స్కూల్ తీరును మారా ్చలని కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అభిలాష్, వినిష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఖాళీగా ఉన్న డాక్టర్, ఎఎన్ఎమ్ పోస్టులు భర్తీ చేయండి

#### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపె మల్లేష్

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 11,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్, ఏఎన్ఎమ్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు హుస్నాబాద్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు విష జ్వరాలతో పాటు మలేరియా, డెంగ్యూ, వాంతులు, విరోచనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో ప్రయివేటు ఆసుపత్రులకు వెల్లి బిల్లులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలు సమస యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వెంటనే పూర్తిస్థాయి డాక్టర్లు, ఏఎన్ఎమ్‌లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## నేడు ఆశాజ్యోతి కేంద్రంలో 'సమైక్యతా రక్షబంధన్'

### -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. గురు వారం వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రబ్యాంకు నుండి ఇందిరాపార్కు చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి కేంద్రంలో సమైక్యతా రక్షాబంధన్ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

### పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : జడ్‌పిటిసి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలోని పేదవారికి ఆపదలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని జగదేవ్‌పూర్ మండల జెడ్‌పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ద్యాప భారతమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.32వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పదవి చేపట్టాక రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పేదవారికి ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని, గత ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ పేదలకు సహాయం అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మాజీ సర్పంచ్ మహేందర్‌గౌడ్, స్థానిక ఉపసర్పంచ్, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సిద్దులు, తెరాస నాయకులు జితేందర్‌రెడ్డి, వెంకటచెల్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ యాదవరెడ్డికి రాఖీ కడుతున్న ఎంపిపి లావణ్య

## ఎమ్మెల్సీకి రాఖీ కట్టిన ఎంపిపి లావణ్య

**ములుగు, ఆగస్టు 11(ప్రభాతవార్త):** ఎమ్మెల్సీగా ఎన్నికైనతర్వాత మొదటి సారిగా ములుగు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఎంపిటిసిలు శాలువాతో ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానించారు. అనంతరం రాఖీ పండుగ సందర్భంగా ఎంపిపి లావణ్య ఎమ్మెల్సీ యాదవరెడ్డికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసిలు ప్రవీణ్, హరిబాబు, నవ్యశ్రీరాజేందర్‌రెడ్డి, కొన్యాల మమతబాల్‌రెడ్డి, పోచమ్మతో పాటు తదితరులు ఉన్నారు.

## మహ్మదాపూర్‌లో జాతీయ పతాకాల పంపిణీ



జాతీయ జండాలు పంపిణీ చేస్తున బిజెపి నాయకులు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 11,ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్యమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహ్మదాపూర్ గ్రామంలో హర్ ఘర్ తిరంగ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ బూత్ అధ్యక్షుడు బొల్లి సుదాకర్ రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగాలను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బద్దిపడగ జైపాల్‌రెడ్డి, హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్ నాయకులు ఎం.సంపత్, ముగయ్య, నాగరాజు, సాయిరాజ్, రమేష్, జెట్టి రమేష్, సాయి, రాజు తదితరులు పాల్గొనా న్నరు.

## ఇంటింటా జాతీయ జెండాను ఎగరేయాలి

**రాయపోల్, ఆగస్టు 11 ప్రభాతవార్త :**

అజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేయాలని బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్ అన్నారు. గురువారం బిజెపి ఆధ్వర్యంలో రాయపోల్‌లోని ప్రధాన రహదారులలో హర్‌గర్ తిరంగ బైక్ ర్యాలీని నిర్వహించి ప్రజలు జాతీయ జెండా ఎగురవేయాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని నేటి తరానికి తెలియజేస్తూ ప్రజలందరూ తమ ఇండ్ల వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు రాజాగౌడ్, కొతింఢ్ల సత్యం, క్రిష్ణగౌడ్, దయాకర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, నీల స్వామి, తిరుపతిరెడ్డి, కుమార్, హరిక్రిష్ణ, నర్సింలు, నరేష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, సమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాయపోల్‌లో బైక్ ర్యాలీ తీస్తున్న బిజేపి నాయకులు

# అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

### మంత్రి తన్నీరు హరీష్ రావు

**నంగునూర్, అగస్టు 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దేశానికే అదర్శమని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాజగోపాల్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన పలువురు నాయకులు హైదారాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు స్వగృహంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా అయా పార్టీల నుంచి టిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. రెండు జాతీయ పార్టీలు నాటి నుంచి నేటీ వరకు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయన్నారు. నాడు సమైక్య పాలనలో కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తే నేడు స్వరాష్ట్రంలో కేంద్రంలోని బిజెపి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజల



గులాబీ కండువాలు కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

గుండెచప్పుడు ప్రజల ఇంటిపార్టీ టిఆర్ఎస్ అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. పార్టీలో చేరి కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రాజగోపాల్‌పేట సర్పంచ్ రాజేందర్, మాజీ ఎఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నాయకులు మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్‌గౌడ్, మైపాల్‌రెడ్డి, సత్యం, కమల్‌షరీఫ్, చందు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలు

## సంగారెడ్డిలో వకీల్ సాబ్‌లకు ఆటల పోటీలు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో వకీల్‌సాబ్‌లకు ఆటల పోటీలు నిర్వహించారు. సంగారెడ్డి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు ఆటల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ జలీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్దుల్ జలీల్ మాట్లాడుతూ దేశభక్తిని చాటుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజసేవ క్యాంప్ కార్యాలయాలు ప్రారంభం



ప్రజసేవ క్యాంప్ కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న నాగేష్

**సదాశివపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడానికి ఆత్మకూర్ నాగేష్ తన క్యాంప్ కార్యాలయాలు గురువారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. సంగారెడ్డిలోని రాజంపేట రోడ్ బ్రహ్మకుమారిస్ ఓం శాంతి కేంద్రం ఎదురుగా, సదాశివపేటలో కోటాక్ మహీంద్రా బ్యాంక్ ఎదురుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ నాగేష్ మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడానికి వీలుగా, ప్రజలతో మమేకమై కలిసి ముందుకు వెళ్ళడానికి ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగే విధంగా తన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంటామని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కొరమని కృష్ణ, కిసాన్ నాయకుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, శివయ్య, పరిశురాం, దేవిసింగ్, భాను, ప్రశాంత్, నరేష్, శ్రీశైలం, సోనూసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి వాగులో పడి మృతి చెందిన సంఘటన మండ లంలోని మెటల్‌కుంట గ్రామ శివారులో గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ వినయ్‌కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మెటల్‌కుంట, బసంత్‌పూర్ గ్రామాల శివారులో పారే మద్యవాగు చెరువులో గుర్తు తెలియని (35-40 వయసు) గల మగ వ్యక్తి బోర్ల పడి మృతి చెంది ఉన్నాడు. అటుగా వెళ్లిన వారికి దుర్వాసను పసిగట్టి అటుగా వెళ్లి చూడగా వ్యక్తి శవం కానరాగా గ్రామంలో విషయం దాహనంలా వ్యాపించింది. మెటల్‌కుంట సర్పంచ్ పీటర్ రాజు హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ వినయక్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. శవానికి మొలతాడు ఉందని, చాక్లెట్ రంగు ఫుల్ డ్రాయర్, ముదురు నీలి రంగు గల టీషర్టు ఉందన్నారు. మృతుడు వాగులో పడి వారం రోజులు అయి ఉంటుందని, ఈత రాక వగులో పడి మృతి చెంది ఉంటాడని, శవం పూర్తిగా కుళ్లి పోయి ఉందన్నారు. శవం ఉబ్బి ఉందని, చర్మ అక్కడక్కడ ఊడి పోతోందని, శవాన్ని గుర్తు పట్టే స్థితి లేదన్నారు. గ్రామ సర్పంచ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ వివరించారు.

## ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### -బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య

**చౌడపూర్ ఆగస్టు11,ప్రభాతవార్త :** స్వాతంత్ర ఉద్యమంలో పోరాడి, అమరులైన మహనీయుల త్యాగాలను గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అన్నారు. స్వతంత్ర వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 13,14,15 రోజులలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి,స్వాతంత్ర సమరయోధుల జీవితాలను స్ఫూర్తి పొందాలని బందయ్యా అన్నారు.మండల కేంద్రంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో నాగవేణి,గ్రామ సెక్రటరీ రాజిరెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కుమ్మరి వెంకటేశ ం,యువ మోర్చా అధ్యక్షుడు శరత్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు భరత్,బిజెపి సీనియర్ నాయకులు జనార్దన్ ,సునీల్ శ్రీనివాస్‌లు,హనుమంతు,రమేష్,వెంకటేష్,చించేటి రాజశేఖర్,శివప్రసాద్,నరేష్,కావలి శ్రీను,రాము పాల్గొన్నారు.

## నేటి నుండి ఉపాధి ఫీల్డ్‌అసిస్టెంట్లు విధుల్లోకి..

**బొంరాస్‌పేట్,ఆగస్టు11ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ ఉపాధి హామీ ఫీల్డ్‌అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడంతో గురువారం నాడు ఎంపిడిఓ పాండు సమక్షంలో బొంరా స్‌పేట్ మండల పరిధిలోని 16మంది ఫీల్డ్‌అసిస్టెంట్లు విధుల్లోకి జాయిన్‌కావడం జరిగింది.ప్రభుత్వం చాలా రోజుల నుండి తమకు విధులకు దూరంగా ఉంచడం జరిగిందని ఇన్ని రోజుల తర్వాత తమను మళ్ళి విధుల్లోకి తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నా రు.గురువారం నాడుకె అంజిలయ్య,బందేప్ప,ఎం అంజిలయ్య, నర్సిములు, చంద్రశేఖర్, అంజిలయ్య, పెంటయ్య,నర్సిములు, గోపాల్,సాయప్ప, లక్ష్మయ్య,కిష్టప్ప,అంజిలయ్య గౌడ్,రాజప్ప, కిషన్‌నాయక్, నారాయణరెడ్డి 16 మంది ఎంపిడిఓ సమక్షంలో విధుల్లోకి చేరారు. ఏపిఓ మల్లికార్జున్,అంజిలయ్య,నర్సిములు,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని సర్పంచ్

**బషీరాబాద్,ఆగస్టు 11,ప్రభాతవార్త:**

బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామ పంచాయతీ పరిధిలో గల 10వ వార్డు (మైల్వార్ తాండ) లో పారిశుద్ధ్యం పనులు జరగక గిరిజన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తండాలో మురుగు కాలువలు లేక మురుగునీరు రోడ్ల గుండా ప్రవహించటంతో మట్టిరోడ్లన్నీ చిత్తడిగా మారాయని అన్నారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలంటూ సర్పంచ్‌కు విన్నవించిన పట్టించుకోవటంలేదని అన్నారు.అధికారులు గ్రామాలల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సర్పంచ్ః పంచాయతీలో నిధులు లేక దశలవారీగ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నాం.గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల బిల్లులు రాక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్లు సర్పంచ్ సీమ సుల్తానా తెలిపారు.జిపి నిధులల్లో వచ్చే రెండు లక్షలు పారిశుధ్య కార్మికుల జీతాలు,విద్యుత్ బిల్లులు చెల్లించటానికి పంచాయతీ ఇతర ఖర్చులకు సైతం సరిపోవడం లేదన్నారు.

### మిలియన్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించిన ప్రులైఫ్ మొబైల్‌యాప్

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మొబైల్ యాప్ ఒక మిలియన్ డౌన్‌లోడ్స్ మార్కును అధిగమించింది. తమ పాలసీల పట్ల పూర్తి నియంత్రణను పాలసీదారులకు అందించే సౌకర్యానికి ప్రతీకగా ఇది నిలుస్తుంది. యాప్‌పై లభ్య మవుతున్న వినియోగదారుల లక్షిత, సృజనాత్మకత ఫీచర్లను వినియోగదారులు ఇష్టపడటానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మొబైల్ యాప్‌ను ఆధునీకరిం చడం వల్ల వినియోగదారులు తమ పాలసీల బంధిత సమాచారం తెలుసుకోవడంతో పాటుగా మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేకపోయినప్పటికీ సర్వీస్ రిక్వెస్ట్‌లను చేయ వచ్చని ఐసీఐ సీఐ ప్రుడెన్షియల్ లైఫ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మనీష దుబే అన్నారు.



జహీరాబాద్‌లో ఫ్రీడర్‌రన్ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సదాశివపేట ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చింతప్రభాకర్



ఖేడ్‌లో ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, యువకులు



న్యాల్‌కల్‌లో ఫ్రీడమ్‌రన్ నిర్వహిస్తున్న ఎస్ఐ, యువకులు

**సదాశివపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భగా ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పోలీస్, మున్సిపల్ శాఖ అధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో పోలీస్టేషన్ నుండి ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, జర్నలిస్టులు, ఉద్యోగులు పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహం వరకు వందేమాతరం నినాదాలు చేసుకుంటూ జాతీయ జెండాలు చేత భూని రన్ నిర్వహించారు. ఈ పరుగులో ముందుగా చేరుకున్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ నవీన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపిడివో పూజ, ఎంఈవో అంజయ్య విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో..**

**నారాయణఖేడ్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ జెండా పండుగ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని గురువారం తహశీల్ మైదానంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ జెండా కార్యక్రమం వైభవంగా ప్రతి ఒక్కరు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. నాయకులు విద్యార్థులు బసవేశ్వర చౌక్, శివాజీచౌక్ , మీదుగా రాజీవ్‌గాంధీ చౌరస్తా మీదుగా పట్టణ పురవీదులా గుండా రెండు కిలోమీటర్ల వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ రుబినా బేగం నజీబ్, వైస్ ఛైర్మన్ పరశురాం, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహన్, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్,ఎ.ఎంసీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, ఖేడ్ సీఐ. రామకృష్ణారెడ్డి తహశీల్దార్ దశరథ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి,అభిషేక్ శెట్కార్,ఖేడ్ మండల పార్టీ నాయకులు పరమేశ్వర్, పట్టణ అధ్యక్షులు నగేష్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, తుకారాం పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో..**

**న్యాల్‌కల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భోలో భారత్ మాతాకి జై, సంఘటన్‌మే శక్తి హై, జై జవాన్ జై కిసాన్... లాంటి నినాదాలతో యువకులు ఫ్రీడమ్ రన్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని బైపాస్ రోడ్డులోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నుంచి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకున 750 మీటర్ల రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మండలంలోని వడ్డిలో..**

మండలంలోని వడ్డి గ్రామంలో స్వతంత్ర భాతర వజ్రోత్సవాలను పురస్కరిం చుకుని బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఫ్రీడమ్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిసి సంఘం మండల అధ్యక్షులు శివరాజన, నాయకులు రాజు, రవి, రఘునాథ్ పండరి, టిఎంటి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓంకార్ యాదవ్, పంచాయితీ కార్యదర్శి నర్సింలు, ప్రధానోపాధ్యాయులు రఘు, ఆశా, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

**అమీన్‌పూర్‌లో..**

**అమీన్‌పూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని గురువారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్వర్యంలో ఫ్రీడం రన్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖాల అధికారులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కందిలో..**

**కంది, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత్ వజ్రోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన కందిలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత్ మాతాకీ జై, మేరా భారత్ మహాన్ లాంటి నినాదాలతో రన్ నిర్వహించారు. కంది చౌరస్తా నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయం వరకు రన్ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, కంది సర్పంచ్ విమల వీరేశం, జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి అధ్యక్షురాలు, ఎంపిఓ, ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ వార్డు సభ్యులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**పుల్కల్‌లో..**

## ఉత్సాహంగా ఫ్రీడమ్ రన్

**పుల్కల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో గురువారం ఉదయం ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రజలు జాతీయ జండాలను చేత భూని చేసిన పరుగు ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపిడిఓ మధులత, తహసీల్దార్ పరమేశ్వర్, ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

**చౌటకూరులో..**

**చౌటకూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు జాతీయ జండాలను చేతపట్టి రన్ కార్యక్రమాన్ని భారతదేశానికి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రన్ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, సర్పంచన వీరమణి మొగులయ్య,, ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.

**మోర్గిలో..**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోర్గి గ్రామంలో గురువారం ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఉదయం గ్రామంలో రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మోర్గి చౌరస్తా నుంచి రన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ వజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణ, ఎస్ఐ విజయరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో..**

**జహీరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ఉదయం ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని తెల్ల దుస్తులు ధరించి తలపై తెల్లటోపి పెట్టుకుని, చేతిలో జాతీయ జండాలను పట్టుకుని నిర్వహించిన రన్ ఆకట్టుకుంది. పట్టణంలోని జాతీయ రహదారిపై గల అంబేద్కర్ చౌరస్తా నుంచి పస్తాపూర్ కమాన్ వరకు నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడమే ఫ్రీడమ్ రన్ ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపై జాతీయ జండాలను రెపరెపలాడేలా ఎగిరేయాలని వినతి చేశారు. కార్యక్రమంలోఆర్‌డిఓ రమేశ్‌బాబుతో పాటు డిఎస్‌పి విరఘు, పట్టణ సిఐ తోట భూపతి, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, తహసీల్దార్ నాగేశ్వర్‌రావుఉ, ఎఫ్ఆర్ఓ విజయరాణి, డిప్యూటీ ఆర్‌డబ్లుఎస్ సాబేదర్ ఆహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, తంజీం నాయకులు సయ్యద్ మోహియోద్దిన్, నామ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



వడ్డిలో ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



పుల్కల్‌ల ఫ్రీడమ్ రన్‌ను నిర్వహిస్తున్న దృశ్యం



చౌటకూరులో ఫ్రీడమ్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం



నాగల్‌గిద్దలో ఫ్రీడమ్ రన్ నిర్వహిస్తున్న యువకులు



ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్,అధికారులు



టేకూర్‌లో దూద్ పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

## ముగిసిన మొహరం ఉత్సవాలు

**న్యాల్‌కల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా ఆనందోత్సవాలతో జరుపుకునే పండగలో మొహరం పండగ ఒకటని చెప్పవచ్చు. వారం రోజుల పాటు గ్రామాల్లో పీర్లను ప్రతిష్టించుకుని ప్రత్యేక పూజలు చేసి దట్టీలు సమర్పించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పీర్లను ప్రతిష్టించుకుని ఊరేగింపు నిర్వహిస్తూ పండగను కోలాహలంగా జరుపుకుంటూ ఉండగా మండలంలోని చినిగేపల్లి గ్రామంలో దూద్‌పీర్‌ను ప్రతిష్టించుకుని పండగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మొహహం ఉత్సవాలను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటకలోని పలు ప్రాంతాల నుంచి దూద్‌పీర్లను ఆయా గ్రామాల నుంచి ప్రజలు ఆటలు ఆడుతూ పాటలు పాడతూ ఉరేగింపుగా మండలంలోని టేకూర్ గ్రామానికి చేరుకుని గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించి గ్రామంలోని కొండగట్టుపై కొలువున్న మైబూ సుభాని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. పదుల సంఖ్యలో దూద్‌పీర్లతో వందల సంఖ్యలో ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు రావడం వచ్చిన వారికి అవస్థలు కలుగకుండా గ్రామంలో అన్నదానం ఏర్పాటు చేయడం గ్రామంలో ఆచారంగా మారింది. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా జహీరాబాద్ రూరల్ సిఐ భరత్‌కుమార్‌తో పాటు హద్నూర్ ఎస్ఐ వినయ్ కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో మోహరం ఉత్సవం ప్రశాంతంగా ముగిశాయి.

**మనూరులో...**

**మనూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** పీర్ల పండుగ చివరి రోజు ముగింపు సందర్భంగా మనూరు మండల పరిధిలోని ఎన్.జి.హుక్రానా గ్రామానికి టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన డాక్టరు బాబుల్‌ఖాన్ గ్రామస్థులు తదితరులు డాక్టరు పి.సంజీవరెడ్డికి ఘనంగా పూలమాల శాలువతో, సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, శ్రీకాంత్‌స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.



టీపీసీసీ సభ్యులు సంజీవరెడ్డిని సన్మానించిన బాబుల్‌ఖాన్, తదితరులు



రక్షా బంధన్ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థినులు

## ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**సిర్గాపూర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని స్థానిక జై వివేకానంద స్కూల్‌లో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జనార్ధన్ తెలిపారు. గురువారం పాఠశాలలో విద్యార్థులు అందరుకలిసి ఒకరినొకరు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మంతు, ప్రవీన్‌కుమార్, తుకారం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**జిన్నారంలో..**

**జిన్నారం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరిలో సోదరిభావం పెంపొందిచాలన్న లక్ష్యంతో బ్రహ్మకుమారీలు ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రక్షా బందన్ పర్వదినం సందర్భంగా బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ

### -విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి : ఎంఈఓ రాంరెడ్డి

**బొంరాస్‌పేట్,ఆగస్టు11ప్రభాతవార్త :** యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్లు సతీష్,స్నేహ,అశ్విని సహకారంతో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పూర్య నాయక్ తాండకు చెందిన 55మంది విద్యార్థులకు యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో తెలంగాణ విద్యావంతు వేదిక నాయకులు రవీం దర్‌గౌడ్ అధ్వర్యంలో ఉచిత బ్యాగులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డుకాదని కష్టపడిచదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంఈఓ రాంరెడ్డి అన్నారు.ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూర్యానాయక్‌తాండకు చెందిన 55మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను అందించారు.యూత్ ఫర్ సేవ సంస్థ ఆర్గనైజర్లు గత ఆరు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత బ్యాగులు, నోటుపుస్తకాలు, నిఘంటువులు,పెన్నులు,పెన్సిళ్లు,రైతు కుటుంబా లకు ఆర్థిక చేయూ త,కరోనా సమయంలో కరోనా కిట్లు అందజేయడం జరిగిందన్నారు.

### మెటావర్స్‌లో ఉపాధి అవకాశాలు అందించనున్న అజ్‌నాలెన్స్

మొటావర్స్‌లో అంతర్జాతీయంగా వేలాది ఉద్యోగావకాశాలు స్వాగతం పలుకుతు న్నాయి. వివిధ నివేదికల ప్రకారం భారతదేశంలోనే ఇప్పుడు 55000 ఉద్యోగావ కాశాలు అందుబాటులో ఉన్నా, పరిశ్రమ అవసరాలకు నిపుణులైన సిబ్బందికి మధ్య భారీగా అంతరం ఉంది. ఈ నేపథ్యంలో ముంబై కేంద్రంగా పని చేస్తున్న ఎక్స్ఆర్ హార్డ్ వేర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అజ్నాలెన్స్ ఈ అంతరాన్ని భర్తీ చేసే ప్రయ త్నం చేపట్టింది. అందులో భాగంగా మెటావర్స్ ఎడ్యుకేషన్‌లో ఎంప్లాయిమెంట్ విభాగంలో అగ్రగామిగా ఉండేలా తన ఫ్లాగ్‌షిప్ ఆఫరింగ్ అజ్నా క్రియేటర్స్ ప్రోగ్రామ్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా అజ్నాలెన్స్ సీటీఓ అభిషేక్ తో మర్ మాట్లాడుతూ తక్షణ భవిష్యత్ కెరీర్ మెటావర్స్ క్రియేషన్.ఈ రంగంలో తమ కెరీర్ల నిర్మించుకునేందుకు యువత సిద్ధం కావాలి. భారత్‌లో యువత సంఖ్య అధికంగా ఉంది.

## 18వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె

**కంది, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామంలోని రెవిన్యూ కార్యాలయం ముందు విఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారంతో 18వ రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాసన సభ సాక్షిగా చేసిన హామీలను అమలు చేయాలని విఆర్ఏలు సమ్మె నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. సిఎం కేసిఆర్ చేసిన హామీలన్ని అమలు చేయాలని విఆర్ఏలు డిమాండ్ చేశారు. హామీలను అమలు చేసే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులు శ్రీనివాస్, యండి ఫరీద్, పెంటయ్య, మల్లేశం, సురేష్, మనోహర్, ఆంజనే యులు, శ్రీరామ్, నర్సింలు, అమరేందరర్, రత్నయ్య, వెం కట్, సంతోష తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరులో...**

**చౌటకూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాసన సభ సాక్షిగా చేసిన హామీలను అమలు చేయాలని విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారంతో 18వ రోజుకు చేరుకుంది. సిఎం కేసిఆర్ చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని, చేసిన హామీలు అమలయ్యే వరకు తాము సమ్మెను సడలించేదే లేదని హెచ్చరించారు. ఆయా గ్రామాల విఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రీడమ్ రన్ విజయవంతం



ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న డాక్టర్ నాజీయ

**చేర్యాల,ఆగష్టు 11, ప్రభాతవార్త**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలో పలువురు వజ్రోత్సవాల్లో భాగంగా టుకే రన్‌తో పాటు ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పోలీస్ అధికారి సిఐ శ్రీనివాస్‌రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్, ముస్త్యాల డాక్టర్ నాజీయ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద పిల్లలకు విద్యా మద్దతునందించిన ఎస్ఐపీ అకాడమీ

నిరుపేద పిల్లలకు వారి విద్యావసరాల కోసం సాధికారిత కల్పించేందుకు శక్తివంతం చేసేందుకు ఎస్ఐపీ అకాడమీ ప్రభావచొరవలను ప్రకటించింది. ఆ సంస్థ మే నేజింగ్ డైరెక్టర్ దినేష్ విక్టర్ భారతదేశంలో ఎస్ఐపీ అకాడమీ కార్యకలాపాల 19వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రకటన చేశారు. ఎస్ఐపీ ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన పిల్లల్లో నైపుణ్యాల అభివృద్ధి కోసం ఈ సంస్థ భారతదేశం అంతటా అనేక కార్యక్రమాలకు మద్దతు ఇస్తోందన్నారు.